ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


సోమవారం | 01 ఏప్రిల్, 2024 | పేజీలు : 06

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పీఎంఆర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోరెడ్డి మాల్లారెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆదివారం హైధరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.



## పశువుల మేతకు
# వదిలిపెట్టిన వరిచేను



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** వరిపంట పొట్ట దశలో ఎండుతున్న పంటను చూసి రైతన్నలు బోరుమంటున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ముత్తారం, ముస్తాఫాపూర్, గొల్లపల్లి, కొత్తకొండ తదితర గ్రామాల్లో సాగునీరందక వరిపంటలు ఎండిపోతున్నాయి. మండలంలో చాలావరకు మెట్ట ప్రాంతం కావడం, ఎండ తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. సాగునీరు కోసం బావుల పూడికతీతలు, బోరుబావుల రీపేర్ల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. సకల ప్రయత్నాలు చేసిన రైతులు చివరకు పొట్టదశలో ఎండుతున్న వరిపంటను పశువుల మేతకు వదిలేస్తున్నారు. పొలం దున్ని, నాట్లు వేసి, ఎరువులు చల్లి, కలుపు తీసి ఇప్పుడు పశువుల మేతకు వదిలిపెట్టె దీనస్థితి రైతన్నలు ఎదుర్కొంటున్నారు. పంట చేతికి వస్తే అప్పులు తీర్చవచ్చని వారు పెట్టకున్న ఆశలు ఎండిన పంటల రూపంలో ఆవిరవుతున్నాయి. భీమదేవరపల్లి మండలం లాంటి మెట్ట ప్రాంతానికి వరద కాలువ వస్తే తప్ప తమ బాధలు తీరవని రైతులు నిట్టూరుస్తున్నారు. గౌరవెల్లి పూర్తిచేసి కాలువలు తవ్వి ఈ ప్రాంతంలో వ్యవసాయానికి సాగునీరందించాలని ప్రభుత్వాలను వేడుకుంటున్నారు.

## సాగునీరు అందించడమే
# ఎంఎల్ఏ దొంతి లక్ష్యం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** చివరి ఆయకట్టు వరకు పటలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ, నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వేములపల్లి వెంకట ప్రసాద్ అన్నారు. ఆదివారం కాలువలో పేరుకుపోయిన నాసును తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నల చివరి ఆయకట్టు పంట పొలాలకు నీటిని సమృద్ధిని అందించడమే ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వేములపల్లి వెంకట ప్రసాద్ తెలిపారు. తుంగబంధం చివరి ఆయకట్టు కొత్తూరు, రంగాపురం గ్రామాల్లో రైతుల పంట పొలాలకు నీటిని అందించడం కోసం కాలువలో పేరుకుపోయిన నాసు గుర్రపు డెక్కలకు చెత్తా చెదారాన్ని ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో జెసిబితో ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో పనులు చేస్తున్నట్లు ఆయన తెలుపుతూ కాల్వ మొదటి ఆయకట్టు రైతులు నీటిని వృధా చేయకుండా చివరి ఆయకట్టు రైతులకు నీరు పోయే విధంగా మొదటి ఆయకట్టు రైతులందరూ చివరి ఆయకట్టు రైతులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ రమేష్, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే రాములు, వల్లే రవి, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు అరెస్ట్



**ప్రజాపక్షం/జహీరాబాద్:** రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం 70 కిలోల గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను వ్యూహాత్మకంగా వలపన్ని అరెస్ట్ చేశారు. పోలీసుల బృందంలో ఎంపీఆర్ చంద్రశేఖర్ సర్కిల్ ఇన్స్ పెక్టర్, భారత్ కుమార్ సబ్ ఇన్స్ పెక్టర్ బృందం మెరుగైన వ్యూహంతో వలలో వేసింది. పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం 1.మొహమ్మద్ మొయిన్ తండ్రి బాబు మియా 44 సంవత్సరాలు, గ్రామం మల్చేల్మా, మండలం జహీరాబాద్. 2. మొహమ్మద్ ఖాజా తండ్రి అబ్దుల్ రాజాక్ 34 సం రాలు, ప్లాట్ నెం 5 నాసీబ్ కాలనీ జహీరాబాద్. 3. జరపల శ్రీనివాస్ తండ్రి రాములు 46 సం రాలు, మిన్పూర్ తండా పుల్కాల్ మండలం. 4. మొహమ్మద్ ఇస్మాయిల్ తండ్రి మొహమ్మద్ మహేబూబ్ అలీ 28 సం రాలు, శాంతినగర్ జహీరాబాద్ లను ఒడిశా సరిహద్దు ఆంధ్రప్రదేశ్ లో అదువులోకి తీసుకొని రిమాండ్ నిమత్తం స్థానిక ఏరియా పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు పుర్తిగా దర్యాప్తు అనంతరం నలుగురు వ్యక్తులను న్యాయస్థానంలో ప్రవేశపెడతామని తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## సి విజల్ యాప్‌తో
# ఎన్నికల ఫిర్యాదు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** భాధ్యత గల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు ,ఉల్లంఘన పై పిర్యాదు చేయాలనుకుంటే సి విజల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. ఎలక్షన్ కమీషన్ రూపొందించిన సి విజిల్ ను మొబైల్‌లో యాప్‌లో గూగుల్ పై స్టోర్‌లో డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నందు నెంబరు ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి, తదుపరి ఓటేసి వస్తుందని దానిని నమోదు చేస్తే సి విజిల్ యాఫ్ సిద్ధమైనట్లే నని దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై పిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దానిపైన అయిన పిర్యాదు చేయుచ్చని సి విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లను ప్రలోభ పెట్టిన మద్యం సరఫరా చేసిన నేర పూరిత చర్యలతో భయభ్రాంతులకు గురి చేసిన లెక్కకు మించిన ఖర్చు చేసిన ,మత పరమైన ప్రసంగాలు చేసిన ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి,వీడియోలు ఆడియో రికార్డ్ ద్వారా పిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబందించిన ఫోటో లేదా వీడియో తీసి యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. వంద నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సివిజిల్ యాప్‌లో అప్లోడ్ చేసిన పిర్యాదు చేసిన ఐదు నిమిషాలలోపు జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్‌కు తెలుస్తుందని తదుపరి ఐదు నిమిషాల లోపు క్షేత్ర పరిశాలన అదికారి అయిన ఎస్.ఎస్.టీ బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో పిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు.



తమ నివేధికను సంబందిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు, దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సి విజల్ లో పిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆదారాలతో పిర్యాదు చేయాలని తీరా ఆ ప్రదేశానికి చేరకునే లోపు ఆదారాలు లేకుండా ఉండటం వలన సమయం వృదా చేయడం జరుగుతుందని క్రితంలో ఇలాంటి పోరపాట్లు గమనించడం జరిగిందన్నారు. ఆధారాలు పక్కా బుజువులతో ఉన్నప్పుడే పిర్యాదులు చేయాలని జిల్లా ఎన్నికల అదికారి ,కలెక్టర్ తెలిపారు.

# మెరీడియన్‌లో ఘనంగా కల్చరల్ కార్నివాల్...




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని మెరీడియన్ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా చిన్నారి విద్యార్థులు వేసిన నాటకాలు, వేషధారణలు, నృత్యాలు చూపరులందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, అలాగే క్రమశిక్షణకు సంబంధించి మెమెంటోలు అందజేశారు. ప్రత్యేక వేషధారణలతో నృత్యాలు ప్రదర్శించిన విద్యార్థులకు మెరీడియన్ పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజా వెంకటరెడ్డిల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారి విద్యార్థులు తల్లిదండ్రుల గొప్పదనం గురించి, తల్లిదండ్రులతో కలిసి చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రెండవ తరగతి విద్యార్థులు విరి తండ్రులతో కలిసి చేసిన నృత్యం అందరి మనస్సులను కదిలించింది. పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్స్ రాజేందర్‌రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ సిద్దిపేట కేంద్రంలో ఇతర పాఠశాలలు అందించలేని నాణ్యమైన విద్యను, విద్యతోపాటు విద్యార్థులను ఆటలు, వివిధ రంగాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాలగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఈస్టర్ వేడుకలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలోని గల లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో హనోక్ కృష్ణ హెబ్సిబా రేణుకా ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈస్టర్ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన 50 మంది నీరు పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ప్రజల పైన ఉంటాయని వారు అన్నారు. ప్రతి సంవత్సరం ఈస్టర్ వేడుకలను ఎల్లప్పుడూ ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. అనంతరం హనోక్, కృష్ణ, హెబ్సిబా రేణుకాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాజర్ దివ్య సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు భవన నిర్మాణంలో దాతలకు సన్మానం



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్:** హన్మకొండ పట్టణం పద్మాక్షి రోడ్‌లోని మున్నూరు కాపు పరపతి సంఘం 40వ వార్షిక సమావేశం ఆదివారం పద్మాక్షి రోడ్‌లోని దర్వాజా పక్కన గల కాపు సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా వార్షిక ఆదాయ,వ్యయాల లావాదేవీలను పరిశీలించి బ్యాలెన్స్ షీట్ ఆమోదించారు. అనంతరం మున్నూరు కాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి గ్రానైట్ దాతగా రూ.1లక్షా 50వేలు అందించిన పాటి రవిందర్‌ను పదవ డివిజన్ కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, గ్రౌండ్ ఫ్లోర్ దాతగా 1 లక్షా ఒక వెయ్యి 116లు అందించిన బండారి ప్రభాకర్‌ను గందె క్రిష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటి సభ్యులు అంబటి కుమార స్వామి,కనుకుంట్ల రవికుమార్,పూజారి సత్యనారాయణ, కర్రు దశరథ్, కుమార్ గిరి రాజయ్య, పరపతి సంఘం అధ్యక్షులు మెరుకుల మనోహార్, ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, కోశాధికారి బొల్లం అశోక్, కమిటి సభ్యులు పోలు లక్ష్మణ్, బండారి మహేందర్, శ్రీనివాస్, కొండ్ర సతీష్, మనోజ్ కుమార్, గందె మధు, అకౌంటెంట్ సుదర్శన్ తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థుల సన్మార్గంలో నడిపించేది ఉపాధ్యాయులే




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** నేటి విద్యార్థులే.. రేపటి భావిభారత నిర్మాతలని ఉపాధ్యాయ ఎంఎల్‌సి కూర రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్‌రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో కాకతీయ టెక్నో స్కూల్ 14వ వార్షికోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కూర రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్‌చైర్మన్ రోజాశర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలకీలకమైందని, ఉపాధ్యాయుడు దేశాన్ని అభివృద్ధి చేయటంలో ముఖ్య భూమిక నిర్వహిస్తాడన్నారు. ఉపాధ్యాయుడు తన విద్యార్థులను ఇంజనీర్, డాక్టర్, రాజకీయ వేత్త ఇలా అన్నిరంగాల్లో రాణించే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దగలుగుతామన్నారు. విద్యావేత్త జగ్గుమల్లారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ టెక్నోస్కూల్ అన్ని రంగాల్లో రాణించటం విశేషమన్నారు. అనంతరం విద్యార్థులు తమ ఆట,పాటలతో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అతిథులను ఆనందింపచేశారు. చిన్న పెద్ద తేడ లేకుండ నర్సరీ నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు గ్రూపులుగా విడిపోయి తమ ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు అందించారు. ఆటపాటలతో రాణించిన విద్యార్థులకు మోడల్స్ బహూకరించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్రకార్యదర్శి రాధాకిషన్‌శర్మ,మండల విద్యాధికారి యాదవరెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న భక్తులు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రతి గ్రామంలోనూ, ప్రతి వాడలోను యజ్ఞంలా సాగుతున్న భద్రాచల గోటి తలంబ్రాల కార్యక్రమం ఆదివారం శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో వర్గల్ మండలం చాంద్ ఖాన్ మక్త (మక్త మైలారం) లో అద్భుతంగా జరిగింది. 100కు పైగా భక్తులు గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందరిచే 2గంటల పాటు రామనామ స్మరణ చేయించి గోటితో వరి ధాన్యం ఒలిపించి తలంబ్రాలుగా తయారు చేయించారు. భద్రాచల తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందని, గోటితో ఒలిచిన ఈ తలంబ్రాలే భద్రాచల సీతారాముల కల్యాణానికి ఉపయోగించడం మా అదృష్టమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కలిగించిన రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘమని స్పష్టం చేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సజనిత భిక్షపతిరెడ్డి, మాజీ సర్పంచ్ నీల కంటయ్య, కో ఆపరేటివ్ (పిఏసిఎస్) డైరెక్టర్ పద్మారెడ్డి, నారమైన బాబు, కృష్ణ, సత్తయ్య, సత్తయ్య, అశోక్, డీలర్ లావణ్య, పాల్గొన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో రైతుల పక్షాన పోరాటం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పెరిగిన భూముల ధరలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ బాధితులకు రూ.30 లక్షల పరిహారం, 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులను గత కెసిఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని, రూ.12 లక్షల పరిహారం చెల్లించడంతోపాటు 250 గజాల ఇంటి స్థలం, 7 లక్షల ప్యాకేజీ, ఇల్లు కట్టుకోవడానికి రూ 5 లక్షల పరిహారం ఇచ్చినట్లు గుర్తు చేశారు. పేద రైతుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారికి అన్యాయం చేయొద్దని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే వారితో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. పేదల అభ్యున్నతి పథకాలను వర్తింపజేస్తే తాము కాంగ్రెస్ నేతల లాగా అడ్డుకోబోమని తెలిపారు. పంటలు ఎండిపోతున్న క్రమంలో నీటిని విడుదల చేయడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 లక్షలు ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, బొగ్గుల చందు, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, నేతలు గడియారం చారి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి క్షేత్రంలో నర్సారెడ్డి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మోహన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముత్యాలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు పల్లెర్ల రవీందర్, సుల్తాన్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**ప్రజాపక్షం/వరంగల్(గీసుకొండ):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన సంఘటన మండలంలోని మచ్చాపూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సంపేట పట్టణానికి చెందిన మడికొండ ప్రభాకర్(27), ఇమ్మడి శ్యాముల్(20) శనివారం రాత్రి బైక్‌పై వరంగల్‌లో బంధువుల ఇంటిలో పెళ్లి వెళ్లారు. తిరిగి బైక్‌పై నర్సంపేటకు వస్తుండగా మచ్చాపూర్ శివారులో వీరి బైక్‌ను ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఎడ్ల బండికి తగిలి కింద పడిపోగా వీరిపై నుంచి వాహనం వెళ్లింది. దీంతో ప్రభాకర్‌కు కాళ్లు, చేతులు విరిగిపోయాయి. సామ్యూల్ మీద నుంచి గుర్తుతెలియని బండి వెళ్లగా మెదడు, లివర్, ఊపిరితిత్తులు రోడ్డుపై పడటంతో అక్కడికక్కడే ఇద్దరూ మృతిచెందారు. కాగా సామ్యేల్ ఒక్క కుమారుడు అతని మృతితో తల్లి ఒంటరిగా మిగిలిపోయింది. ప్రభాకర్ అన్న మడికొండ రంజీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ సీఐ పవన్‌కుమార్, ఎస్సై జానిపాషా సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం తరలించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. కాగా ఈ ప్రమాదానికి కారణమైన వారిని వెంటనే పట్టుకొని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## నూతన కమిటీ అధ్యక్షుడిగా దుర్గాప్రసాద్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ ఎల్లాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిట్యాల బాబు, కోశాధికారి మంత్రి చాణక్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా వీరబోయిన తిరుపతి స్వామి, కోశాధికారిగా నేదునూరి సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా వెలిసోజు రమణాచారి, సహాయ కార్యదర్శిగా వెలుసోజు బుచ్చిరాములు, ఎర్ర నాగరాజు, ప్రచార కార్యదర్శిగా బొర్రా సురేష్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. మా కమిటీ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులకు, జిల్లా సంఘం నాయకులకు ఎల్లాపూర్ లోని అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆరూరి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారంలో నూతనంగా నిర్మించిన గౌరీ శంకర దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవంలో బీజేపీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అటికం రవీందర్‌గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షుడు టీఆర్కే రెడ్డి, విక్టరీ బాబు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్‌యాదవ్, యూత్ నాయకులు సాయికుమార్, విజయ్‌కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పునరుత్థాన పండుగ



**ప్రజాపక్షం/కాజీపేటః** క్రీస్తు చెప్పినట్టుగానే ఆయన తిరిగి లేచి యున్నాడని కర్మేల్ బాప్టిస్టు చర్చి పాస్టర్ రెవ, నల్ల డేవిడ్ అన్నారు. అదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురష్కరించుకోని కాజీపేట ప్రాంతంలోని అన్ని క్రైస్తవ సంఘాలు, చర్చిల్లో క్రైస్తవులు సంతోషంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆయన రాకడ దినమున ఏసు క్రీస్తును విశ్వసించిన మనం రక్షణ, శాశ్వత అనందం పొందుతామని తెలిపారు.అనంతరం యవ్వనస్తులకు బాప్తిసం ఇచ్చి క్రీస్తు మార్గంలో నడువాలని వారిని కోరారు. అంతకు ముందు క్వయర్ బృందం ప్రత్యేక గీతాలను ఆలపించారు. ఈకార్యక్రమంలో కర్మేల్ బాప్టిస్టు సంఘం అధ్యక్షుడు పోగుల సుధాకర్, సంఘ సెక్రటరి విలియం కేరి, సంఘ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరులో



**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలోని క్రైస్తవులు ఆదివారం భక్తిశ్రద్ధలతో మండలకేంద్రంశివారులోని పులిగుట్టవద్ద విచారణ గురవు ఫాదర్ కిరణ్ ఆద్వర్యంలో జరిగిన క్రీస్తుపునరుత్తాన వేడుకలలో భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్దతులతో పాల్గొనగా ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధులుగా రెవరెండ్ ఫాదర్ తాటికొండ జోసఫ్ హాజరై పూజాకార్యక్రమాలు నిర్వహించారు ఈకార్యక్రమంలో మండలంలోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దేవుని ఆజ్ఞానుసారం దివ్యభలిపూజాలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఫాదర్‌లు కిరణ్,జోసఫ్,సిస్టర్లు సుపీరియర్ జపమాల రాణి,సంగీత,రజిత,రజిని,ఉపదేశి గడ్డమీది సంపత్,ప్రజ్వల యూత్‌కమిటీసభ్యులు సంఘసభ్యులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తరిగొప్పులలో



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఏసుక్రీస్తు మరణాన్ని జయించి లేచిన దినం ఈస్టర్‌ను పురస్కరించుకొని క్రైస్తవులు సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ (తల్లి) సంఘం, సంఘస్తులు ఎంతో ఉత్సాహంతో ఏసుక్రీస్తును ఆరాధించారు. ఆదివారం సంఘంలోని పెద్దలు, విశ్వాసులు, గొప్ప సమూహంతో మందిరానికి హాజరవడం జరిగింది. దైవ సేవకులు ఆవునూరి పీటర్ పునరుత్థాన దినంలో ఉన్న శక్తితో ఉన్న ఆశీర్వాదాన్ని విశ్వాసులకు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు (ప్రెసిడెంట్) ఖాతా దేవదానం, సెక్రటరీ చెన్నూరి సత్యానందం, కోశాధికారి ఎడ్ల నవీన్ కుమార్, సంఘస్తులు పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ.. మమల్ని చల్లగా చూడమ్మా..



**ప్రజాపక్షం/పాపన్నపేట:** వన దుర్గమ్మ మమ్మల్ని చల్లగా చూడమ్మా అంటూ భక్తులు మొక్కుకున్నారు. పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత సన్నిధి భక్తులతో నిండిపోయింది. ఆదివారం సెలవు దినం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వనదుర్గమ్మ దర్శనానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలలో ఉన్న ప్రభుత్వ, ప్రవేట్, సత్రాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ముందుగా చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి, వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్లు, మేళ తాళాలతో బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. మమ్మేలు మాయమ్మ, ఏడుపాయల వనదుర్గమ్మ తల్లీ, అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు శంకర శర్మ పార్థివ శర్మ, మురళీ శర్మ, పార్థివ శర్మలు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ పాలకమండలి ఛైర్మన్ బాలగౌడ్, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమయ్యారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై నరేష్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# వ్యక్తిగత గొడవలను అధికార పార్టీపై రుద్దడం సిగ్గుచేటు



**ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధిః** వ్యక్తిగత కక్షలను అధికార పార్టీ కాంగ్రెస్‌పై రుద్దడం బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుచేటని కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం మండలంలోని ఇంచెర్ల గ్రామంలో జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో పోలీసలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అశోక్‌పై గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మామిడి అశోక్ కొంత మంది గుండాలతో ఇంటిపై దాడి చేసి అతనిని తీవ్రంగా కొట్టడంతో పాటు అతని బైక్, కారును ధ్వంసం చెయ్యడంతో ఆత్మరక్షణ కోసం కత్తి పడితే మమ్మల్ని చంపడం కోసమని బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గు చేటని గత కొన్ని సంవత్సరాలుగా శానబోయిన అశోక్, మామిడి అశోక్‌లకు వ్యక్తిగత గొడవలు ఉన్నాయని, పలుమార్లు ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా చేసుకోవడం జరిగిందని, వ్యక్తిగతంగా జరిగిన గొడవను అధికార పార్టీపై రుద్దడం హాస్యాస్పదమని, 10 ఏండ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీని మొన్న జరిగిన ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడించిన వాళ్ళ బుద్ది మారడం లేదని మీలాగా మేము అక్రమ కేసులు పెట్టడం ఇండ్లపైన దాడి చేయడం మా నైజం కాదని తప్పు చెయ్యం, తప్పు చేసిన వారిని ఎంతటి వారైనా వదిలి పెట్టమని పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని మా కార్యకర్తపైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ గుండాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# నవోదయలో సీటు సాధించిన విద్యార్థిని



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** నవోదయ పోటి పరిక్షలో వెల్లడించిన ఫలితాల్లో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామ కాకతీయ బిలియంట్ స్టార్ గురుకుల పాఠశాల విధ్యార్థి గుండెకారి వైష్ణవి ఉత్తమ ప్రతిభతో ఆరో తరగతిలో సీటు సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ ఎం.కమలాకర్‌రావు తెలిపారు . ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కమలాకర్ రావు మాట్లాడుతూ విధ్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాన్ని సాధించవచ్చునని తెలిపారు . కాకతీయ విధ్యా సంస్థలో చదువుకున్న విధ్యార్థులు ఉన్నత శిఖారాలు సాధించారని ,వైద్య ,విధ్య రంగాలు ,సామాజిక సేవ రంగాలతో పాటు వ్యాపారంగాలలో మంచి పట్టుదలతో రాణిస్తున్నారని పేర్కొన్నారు . పాఠశాల ఉపాధ్యాయులు మంచి నేర్పరితో విధ్యార్థులకు క్రమశిక్షణతో సమాజంలో గుర్తింపు పొందే విధంగా చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు ,పి.రామరావు ,జి.రాజిరెడ్డి ,ప్రిన్సిపాల్ గాదె రణధీర్‌రెడ్డి ,ఎండి అంకుస్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ శ్రేణులపై దాడులు చేస్తే సాహించేది లేదు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** గత బిఆర్ఎస్ ప్రభుత్వమనుకొని మట్టి దందా, అక్రమ ల్యాండ్ కబ్జాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ శ్రేణులారా మీ గుండాయిజం, క్రమాలు ఇక సాగవు ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటపట రఘు అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంచార్ల గ్రామంలో జరిగిన శానబోయిన అశోక్ పై దాడికి స్పందిస్తూ తీవ్ర స్థాయిలో మండిపడుతున్న మండల కాంగ్రెస్ శ్రేణులు, శానబోయిన అశోక పై బిఆర్ఎస్ నాయకుడు మామిడి అశోక్ రౌడీ ప్రతాపం, గుండాయిజం రాడ్లు, కత్తులతో దాడి నేపథ్యంలో ఆత్మరక్షణ కోసం ఎదురు ప్రయత్నించిన శానబోయిన అశోక్, శానబోయిన అశోక్ పై పది మంది గుండాలతో రాడ్లు,కత్తితో దాడి చేయించిన మామిడి అశోక్, బిఆర్ఎస్ నాయకుడు మామిడి అశోక్ మట్టి దందా, ల్యాండ్ కబ్జా ల పై ప్రశ్నించడంతో దాడి, శానబోయిన అశోక్ ద్విచక్ర వాహనం,కార్, ఇంటి పై గుండాలతో ధ్వంసం చేయించిన మామిడి అశోక్ గత కొన్ని రోజులుగా శానబోయిన అశోక్, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులు, గుండాయిజం, అసభ్య పదజాలంతో గత కొన్ని రోజులుగా మానసికంగా వేధింపులు.శానబోయిన అశోక్ ని నిన్న పదిమంది గుండాలతో హతమార్చాలని హత్యప్రయత్నానికి దిగిన మామిడి అశోక్, శానబోయిన అశోక్ ని తప్పుడు వ్యక్తిగా సోషల్ మీడియాలో చిత్రీకరిస్తున్న మామిడి అశోక్, బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గంలో వ్యక్తిగతంగా ఎక్కడ ఏది జరిగిన మంత్రి సీతక్క ఫోటోలతో సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, కాంగ్రెస్ శ్రేణుల పై హత్య ప్రయత్నం, సోషల్ మీడియా లో దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ ఖబడ్దార్ బిఆర్ఎస్ గుండల్లారా ని హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** భనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలములోని ధర్మసాగర్ రిజ్యరాయర్ కొండపై అదివారం పునీత అంతోని వారి దేవాలయ ఫాదర్ జోసెఫ్ ఆధ్యర్యంలో క్రీస్తు పునరుత్తాన మహోత్సం భక్తిశద్ధలతో ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు.ఈకార్యక్రమానికి ఓరుగల్లు పిఠాధిపతులు డా.ఉడుమల బాల విచ్చేసి మాట్లాడుతూ.ప్రజల పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం యేసు ప్రభువు శిలువ వేయబడ్డాడు అని అన్నారు,ఆరోజుని గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటరాని మూడోరోజున సమాధి నుండి తిరిగి లేచిన రోజున ఈస్టర్ జరుపుకోవాటం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ యేసు మార్గములో జీవించాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమములో గుడి సంఘపెద్దలు భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలో చింతలపల్లి, నార్లవాయి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ కోడూరి రజిత రమేశ్, రాజు, శ్రీనివాస్, నాగరాజు, సారయ్య, అనిల్, రమేశ్, శ్రీను, రమేశ్, రాజుతోపాటు పలువురు బీఆర్ఎస్ నుంచి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, మెట్టుపల్లి రమేశ్, ఏపీఆర్, పులి సాంబయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

## రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి




**ప్రజాపక్షం/తరిగొప్పుల:** సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని లోడి సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. మండలంలోని వివిధ తండాల్లో లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మనోసు యునిదాస్ వారి సహకారంతో డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం రైతులకు వర్మి కంపోస్ట్ పిట్స్ కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు వాడడం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, కనుక రవీందర్, భూక్య బిచ్చ, తిరుమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం తెలుగుదేశం పార్టీ మాజీ వార్డ్ నెంబర్, టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల దేవేందర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాల రాజకీయ అనుభవంలో ఇటువంటి రాజకీయాలు ఎన్నడు ఎక్కడ చూడలేదు స్థిరత్వం లేని రాజకీయాలు, కనీస విలువలు పాటించని ప్రజా ప్రతినిధులు, ప్రజాస్వామ్యం కోసం ప్రజల కోసం రాజకీయాలు కాకుండా తన స్వార్థం, తమ ఆస్తి పాస్తులను, తమ పదవులను కాపాడుకోవడం కోసం, తమ అస్తిత్వాన్ని కోల్పోవడం, ఎంతటికైనా దిగజారడం దౌర్భాగ్యపు దుర్మార్గపు రాజకీయాలకు దూరంగా ఉండడం కోసం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దు



ప్రజాపక్షం/లింగాలఘణపురం: బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌పార్టీలోకి చేర్చుకోవద్దని నేలపోగుల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గెని ప్రవీణ్, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని నేలపోగుల గ్రామంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడ్డ కార్యకర్తలున్నారని కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేలపోగుల మాజీ సర్పంచ్ దూసరి గణపతి, ఆయన అనుచరులు కాంగ్రెస్‌పార్టీలో చేరుతామని అంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ సభ్యులు జోగురాజు, ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ల కొమురయ్య, మైల సాయిలు, మైల ఉప్పలయ్య, గోగు కొమురయ్య, సీహెచ్ సంపత్‌రెడ్డి, ఆకుల సాయి, కోల నవీన్, తేరాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న కడియం అభిమానులు



ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్: జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరికపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎస్సీ కాలనీలో దళిత నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జై సీఎం రేవంత్ రెడ్డి,జై కడియం శ్రీహరి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత నాయకులంతా కడియం వెంటే ఉంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అయిన ఆయన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారని తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చింత శామ్యూల్, చింత జోసెఫ్, జీడి రమేష్ కుమార్, సింగపురం యాదయ్య, జీడి ప్రసాద్, గడ్డం ఎల్లయ్య, సింగపురం రవి, సున్నం యాదగిరి, తాటికొండ వినయ్, సింగపురం వెంకటయ్య, రాజారపు జయపాల్, రాజారాపు రవి, సింగపురం ఎల్లేష్, నీరటి రవి,నక్క ప్రవీణ్, గద్దల యాదగిరి, కె.దేవేందర్, టి.ఏసురత్నం, బంగారు నాని, పొన్నగంటి సుధీర్, సింగపురం బాబు, భాస్కుల రవి, చింత క్రాంతి భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



ప్రజాపక్షం/రాయపర్తి : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోలన్‌పల్లి గ్రామంలో కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంచుకోవాలని, దైవ భక్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవిందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్,సరికొండ క్రిష్ణా రెడ్డి, మచ్చ నీలయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఈరెడ్డి నర్సింహరెడ్డి, గబ్బెట బాబు, గుగులోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎంపిగా గెలిపిస్తే వంద కోట్లతో విద్యానిధి ఏర్పాటు చేస్తా..



ప్రజాపక్షం/రామాయంపేట: రాబోయో పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఎంపిగా గెలిపిస్తే స్వంత నిదులతో పివిఆర్ ట్రస్ట్ ద్వారా వంద కోట్లతో విద్యానిధి ఏర్పాటు చేస్తానని మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం రామాయంపేట మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లా పార్టీ అద్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అద్యక్షతన జరిగిన సమావేశానికి పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి హాజరై మాట్లాడారు. మెదక్ జిల్లాతో 25 సంవత్సరాల అనుబంధం ఉందని అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పరిపాలన వంద రోజుల్లోనే తేలిపోయిందన్నారు. 40 రోజులు కార్యకర్తలు నాకోసం పనిచేస్తే 5 ఏళ్లు మీ కోసం సేవచేస్తా, గెలిచిన 30 రోజుల్లో వంద కోట్లతో విద్యానిది ఏర్పాటు చేసి పేద విద్యార్థులు, కార్యకర్తల పిల్లల కోసం ఫీజులతో పాటు గ్రూప్స్ కోచింగ్ తీసుకొనే వారికి ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. గెలిచిన 9 నెలల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2కోట్లతో 14 కోట్లు వెచ్చించి ఫంక్షన్ హాల్లు నిర్మిస్తానని ఒక్క రూపాయి ఖర్చుతో కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామి ఇచ్చారు. ఈ విషయంలో ఎక్కడా తగ్గనని తగ్గితే తల నరుక్కుంటానని సవాలు విసిరారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంట్‌లో గళమెత్తి సమస్యలపై ఉద్యమిస్తానన్నారు. మెదక్‌లో ఎమ్మెల్యే లేని లోటును ఎంపిగా గెలిచి తీరుస్తానన్నారు. రాబోయె రోజులు బిఆర్ఎస్‌వే నని ఎంపి ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో మనదే విజయం అన్నారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, శశిదర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సరాపు యాదగిరి, కౌన్సిలర్, పట్టణ అద్యక్షులు గజవాడ నాగరాజు, మండల పార్టీ అద్యక్షులు బండారి మహేందర్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన నాయకులు



ప్రజాపక్షం/జహీరాబాద్: ఆదివారం సంగరెడ్డి జిల్లా ఏఐబిఎస్ఎస్ అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ బృందం తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రులు తన్నీరు హరీష్ రావును, జహీరాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ జహీరాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని, నాయకులు, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, జహీరాబాద్ పార్లమెంట్లో మూడవసారి విజయం సాదించబోతున్నామని, బిఆర్ఎస్ పార్టీకి సంస్థాగత నిర్మాణమే శ్రీరామ రక్ష అని, బంజారాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, గతంలో బంజారాలకు 6 శాతం రిజర్వేషన్లు ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల ద్వారా మరో నాలుగు శాతాన్ని పెంచి 10 శాతం రిజర్వేషన్లు పెంచిన పార్టీ అని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని అమలు చేయకుండా గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతానికె ఉండే విదంగా చుసినప్పటికీ తమ బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానికంగా రాష్ట్రంలో 10 శాతం విద్య, ఉద్యోగాలలో అమలు చేసిందని, ఇప్పుడు దాని రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. మాజీ మంత్రి హరీష్ రావును, బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను పూల మాల శాలువకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మార్కెటింగ్ సహకార చైర్మన్, సిని నిర్మాత మల్కాపురం శివ కుమార్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్, వాసు నాయక్ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కిషన్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఝరసంఘం మండలం, రాథోడ్ రఘునాథ్ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహీరాబాద్ డివిజన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించండి



ప్రజాపక్షం/రామాయంపేట: అక్రమ కేసులపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావుపై మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం రామాయంపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్బంగా పార్టీ గెలుపుకు కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలపై కుంగిపోవద్దని గెలుపు ఓటములు సహజం అన్నారు. మెదక్‌లో మన పార్టీ ఎమ్మెల్యే లేని లోటు పోవాలంటే ఎంపిగా వెంకట్రామిరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. 420 హామీలు, ఆరు గ్యారంటీ పథకాలు ఎక్కడా పోయాయని ప్రశ్నించారు. కాంగ్రేస్ ఇచ్చిన హామీలు మరిచిపోయిందని ఇప్పుడు మనం కాంగ్రేస్ పార్టీని మరిచిపోవాలని కోరారు. ఓడిపోయిన వారు మాట్లాడకుండా ఉండుమని ఇక్కడి ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని మీనాన్న ఓడిపోయిన సంగతి మర్చిపోవద్దని రోహిత్‌కు హితవు పలికారు. నేను ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. కాంగ్రేస్ నాయకుల ఊకదంపుడు బెదిరింపులకు బయపడే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రేస్, బీజేపీ పార్టీలు దొందుదొందేనని అన్నారు. రఘునందన్‌రావు ఓటమి ఎప్పుడో ఖరారయిందన్నారు. ప్రజల కష్టసుఖాలను చూసే పరిస్థితి కాంగ్రేస్, బీజేపీలకు లేవన్నారు. రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సిపాయిల పనిచేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# బిజెపి ఐటి, సోషల్ మీడియా కన్వీనర్లుగా వెంకటేష్, రాజ్‌కుమార్



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నియామకాల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐటి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా దాసరి వెంకటేష్ యాదవ్, ములుగు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్‌గా లకావత్ రాజ్‌కుమార్‌లకు నియామక పత్రాలను అందించారు. అనంతరం నూతనంగా ఎంపికైన దాసరి వెంకటేష్ యాదవ్, లకావత్ రాజ్‌కుమార్‌లు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు పార్టీ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రతి ఒక్కరికి చేరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపు రమేష్, శీలమంతుల రవీంద్రచారి, భూక్యా జవహర్‌లాల్, జినుకల కృష్ణాకర్‌రావు, జాడి రామరాజు, బిజేవైఎం అధ్యక్షులు రాయంచు నాగరాజు, రవిరెడ్డి, సిద్దార్థ, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ నామ స్మరణతో మారుమోగిన తునికి

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ఆకట్టుకున్నపచీ బండ్ల ప్రదర్శన మండల పరిధిలో తునికి జాతర మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది బండ్ల ఊరేగింపు కార్యక్రమం వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్లబండ్లను దూరాన్ని బట్టి ఆలయ



కమిటీ సీరియల్ నిర్వహిస్తారు. అందంగా ముస్తాబు చేసిన బండ్లను ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు వివిధ జిల్లాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు కుంకుమార్చన, ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ ప్రత్యేక పూజలుల నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాల అందించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామి రెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాజిద పాష, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తాళ్ల



శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ చారి, నారాయణరెడ్డి, రాములు, పర్వతాలు, మహేందర్ నాయక్, బిక్షపతి, లక్ష్మీనారాయణ గౌడ్, సునీత మహేష్, నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, జిల్లా, నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల ,భారీగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జ్వాలా ట్రస్ట్



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలోని పొదుమూరు గ్రామానికి చెందిన కుప్ప నాగ శ్రావణి నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి తండ్రి చనిపోయాడు తల్లి అనారోగ్యంతో బాధపడుతుంది. వీరికి ఉండటానికి ఇల్లుకుడా లేదు అమ్మాయి వాళ్ళ మేనమామ బద్ధి రఘుబాబు ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకురాగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఈ అమ్మాయి పెళ్లి కోసం ఏడువేల నూట పదహార్లు (7116) రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, గౌరవ సలహాదారులు కులగట్ల నరేష్ రెడ్డి చాదా మల్లయ్య, పాల్గొన్నారు.

## మా బాబును కాపాడండి సార్

**ప్రజాపక్షం/రేగోడు :** మండల పరిధిలోని గ్రామాల్లోని జరుపుల శ్రీనివాస్ జ్యోతి బాయ్ దంపతులకు ఇద్దరు కుమా పెద్ద కుమారుడు అశోక్ పుట్టుకతోనే పెరసల్ వ్యాధితో బాధపడుతున్నారని ఇతనికి చాలా రకాల వైద్య పరీక్షలు చేయించిన అయినా ఫలితం లేకుండా పోయింది ఇప్పటికీ సంపాదించిన డబ్బులు పెద్ద



బ్బాయి కి ఖర్చు పెట్టడం జరిగిందని ఇటీవల నిమ్స్ హాస్పిటల్ లో వైద్య సూచనల మేరకు ఐదు లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. దయచేసి మా కుమారుని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తల్లి దండ్రులు కోరుతున్నారు.

## డిగ్రీ విద్యను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను పెంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యను బలోపేతం చేసేందుకు గాను రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ప్రవేశాల ప్రక్రియను చేపట్టారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి సురేందర్ రెడ్డి రాష్ట్రంలో తొలిసారిగా ఏజెన్సీ ప్రాంతంలో అడ్మిషన్ల ప్రక్రియను అత్యంత ముందస్తుగా ప్రారంభించాలనే సత్సంకల్పంతో ఆదివారం ఆయన తన బృందంతో కలిసి ఏటూరునాగారం లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని విద్యార్థుల ఇళ్లల్లోకి తిరుగుతూ ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాల్సిందిగా ప్రిన్సిపల్ జే చిన్నాతో కలిసి విద్యార్థులకు చెప్పారు. ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న కోర్సుల్లో ప్రవేశం పొందితే తృతీయ సంవత్సరం పూర్తయ్యేలోపే ప్రభుత్వ కామ ప్రైవేటు ఉద్యోగాలు లభించేందుకు ప్రిన్సిపాల్ చిన్న అధ్యాపకులు కృషి చేస్తున్నారని విద్యార్థుల



భవిష్యత్తును బంగారు బాటలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న కార్యదర్శి రవికుమార్, కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, రవికుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి రవికుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి బి.రమేష్, మురళి, భగీరథ్, ఏడున్నారం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవీందర్, నవీన్, సంపత్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులుకు అయ్యప్ప సేవారత్న బిరుదు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త రామిని శ్రీనివాసులును తెలంగాణ శ్రీఅయ్యప్ప స్వామి సేవార్ది ఐక్యవైధిక ఆధ్వర్యంలో పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాదీ



శ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతి స్వామి వార్ల ఆధ్వర్యంలో అయ్యప్ప సేవారత్న బిరుదుతో ఘనంగా సత్కరించడం జరిగింది. రామిని శ్రీనివాసులు దాదాపు 30 సంవత్సరాలుగా భక్తుల యొక్క సహాయ సహకారాలచే అనేక ఆధ్యాత్మిక, సామాజిక, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దేవాలయాన్ని అభివృద్ధి చేస్తూ అయ్యప్ప సేవా సమాజం తరుపున కరోనా వంటి విపత్కర సమయంలో 108 రోజులు అన్నదానం నిర్వహించి ఆయన ఎంతో మందికి బాసటగా నిలవడంతో అయ్యప్ప సేవారత్న బిరుదు వరించింది.

## ఇందిరకు సముచిత స్థానం కల్పించాలి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** జనామజిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ని ఇఆర్ ఎల్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడం ఏఐసీసీ నిర్ణయానికి మద్దతిస్తున్నామన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, సింగపురం ఇందిరను ఇద్దరిని సమన్వయ పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, వివిధ మండలాల అధ్యక్షులు గడ్డమీది సురేష్, కోళ్ల రవి, నూకల ఐలయ్య, ప్రసాద్, కత్తి సంపత్, శివకుమార్, పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం..

**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్:** కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని, రాబోవు ఎన్నికలలో అధిక పార్లమెంట్ స్థానాలను గెలిచి,రాహుల్ గాంధీ సారథ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం



అన్నారు. అధివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెదక్ పార్లమెంట్ సీటును బిసి నాయకుడైన నీలం మధుకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిద్ధిపేటలో బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ హరీశ్‌రావు గత 20 ఏళ్ల నుండి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాడని,అతనికి త్వరలో చిప్పకూడు తప్పదని అన్నారు. చిన్నకోడూరు మండలంలో భూఅక్రమాలకు పాల్పడి రైతులను నిండా ముంచి దర్జాగా ఫామ్‌హౌస్‌లను ఏర్పాటు చేసుకొని, భూములను అక్రమించుకోవడం సిగ్గుచేటని అన్నారు. పేద ప్రజల మనిషి అని చెప్పుకునే హరీశ్‌రావు,ఏరకంగా రైతుల భూములను లాక్కొని తెర చాటున ఫామ్ హౌస్‌లు కట్టుకోవటం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజలకు నష్టం వస్తే చెప్పుకోవడానికి ఏ దిక్కు లేకుండా చేసిన ఘనత కెసిఆర్, హరీశ్‌రావు, కెటిఆర్‌లదని మండిపడ్డారు.

## ఇంటి పన్నులు అధికంగా వసూలు చేయడం సరికాదు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఇంటి పన్నులు పెంచి పేద ప్రజలను దోచుకోవడం సరికాదని గ్రామాల్లో గత లాగానే పనులను వసూలు చేయాలని ఇప్పటికే ప్రజలు కరోనాతో ఆర్థికంగా చాల మంది చితికి పోయారని బహుజన సేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ డప్పు రాజు అన్నారు. ఆదివారం కొండాపురం మండలంలోని అనంతసాగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అనంతసాగర్ ,మల్కాపూర్, గంగారం, మాందాపూర్, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా ఇంటి పన్నులను వసూలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో గౌస్ శంకరమ్మ, బిపాపా సలీమ్ పాల్గొన్నారు.

## బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ జెడ్పిటిసి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ సమక్షంలో అల్లాదుర్గం మాజీ జెడ్పిటిసి మమత బ్రహ్మం ఆధ్వర్యంలో సుమారు 200 మంది వివిధ పార్టీ నుండి బిజెపిలో చేరారు. శనివారం అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద బిజెపి కార్యాలయం బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమా



వేశంలో మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మంను ఎంపీ బీబీ పాటిల్ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అలాగే అల్లాదుర్గం రేగోడు మండలాలకు చెందిన టిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు సుమారు 200 మంది బిజెపి పార్టీలోకి ఎంపీ బీబీ పాటిల్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలను ఆదుకుంటుందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అఖండ విజయం సాధిస్తూ వస్తుందని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో మూడోసారి అధికారంలోకి రావడం ఎవరు ఆపలేరన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రపంచంలోనే భారత దేశాన్ని ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత నరేంద్ర మోడీ అని ప్రజలు పెద్ద మనసుతో బిజెపి పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా గెలిపించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంగప్ప, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ముత్తిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా నాయకులు అందోల్ కో కన్వీనర్ కాల రాములు, జిల్లా నాయకులు బ్రహ్మం, రవిశంకర్, బసవరాజ్ పటేల్, అరవింద్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, నాయకులు శంకరయ్య, మారుతి, రవి, తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

**ప్రజాపక్షం/మహాముత్తారం :** మండలంలోని ములుగుపల్లి జీసస్ పవర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం మానవాళి కోసం శిలువలో ప్రాణ త్యాగం చేసిన యేసుక్రీస్తు చనిపోయి మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగిలేచిన సందర్భం ఈస్టర్, పాస్టర్ సురేష్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన రోజయిన క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉంది అన్నారు. ఈస్టర్ పండుగకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరించడం వందలాది ఏళ్లుగా ఆచారంగా వస్తోంది తెలిపారు. ఆ ఉపవాసాలు కూడా ఈస్టర్ పర్వదినం రోజు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్లు యోహాన్ సురేష్ సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఎంఎస్ మెయిన్‌లోని స్కోర్ వాల్వ్‌లో లీకేజ్ వలన నీటి నిలిపివేత

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** బుసారెడ్డి పల్లి 100 ఎంఎల్‌డి డబ్ల్యూ టీపీ నుంచి బుదేరా ఓహెచ్ ఆర్‌కు పోల్కంపల్లి గ్రామ సమీపంలో మద్యాహ్నాం 12.00 ఎంఎం డయా ఎంఎస్ మెయిన్‌లోని స్కోర్ వాల్వ్‌లో లీకేజ్ ఏర్పడిందని, లీకేజీని సరిదిద్దడానికి డబ్ల్యు టీపి మూసివేయబడింది. 266 ఆవాసలు 3 యు,ఎల్‌బి లకు నీటీ సరఫరా నిలిపిచేయబడిందని మీషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మద్యాహ్నానకి సరఫరా పునః ప్రారంభించబడుతుందని సంబందిత జిపిలు యుఎల్‌బిలకు ప్రత్యామ్నాయ సరఫరా కోసం ఏర్పాట్లుచేసుకోవాలని విజయలక్ష్మి తెలిపారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/కేసముద్రం:** మండలం కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీకి చెందిన దుర్గం శోభ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి 50 కేజీల బియ్యం నెలసరి నిత్యవసర వస్తువులను అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అనంతరం గ్రామస్తుల ద్వారా వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకోనగా మృతురాలు శోభ భర్త ధర్మయ్య కూడా ఈ మధ్యకాలంలోనే మరణించగా తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో వారి ఇద్దరు కుమారులు దేవేందర్,అమర్, కుమార్తె అఖిల దీనస్థితిలోకి నెట్టబడడంతో వారిని పరామర్శించి పిల్లల యొక్క పరిస్థితి చూసి వారికి ఉండడానికి నిలువ నీడ కొరకై సహాయం అందజేస్తానని అదేవిధంగా పిల్లల చదువుకు ఏర్పాట్లు చేస్తానని అన్నారు. అదేవిధంగా అదే కాలనీకి చెందిన కొమ్ము భాగ్యమ్మ వెంకన్న ల కుమారుడు మధు అనారోగ్యానికి గురై సర్జరీ జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, రాజా, వీరేందర్, కత్తెరసాల శ్రీను, కీర్తి సురేందర్, మాసాడి శ్రీను,చిట్ల రవి, ఎన్నమాల మహేందర్, అజ్మీర రమేష్, పెండెల లక్ష్మణ్, పందుల సారయ్య, కొమ్ము నిఖిల్, వల్లందా శ్రీనాథ్, మహేష్ అశోక్, పందుల సంగీత్, వల్లందాస్ కళ్యాణ్, కొమ్ము రామకృష్ణ, యాకయ్య, వల్లందాసు శేఖర్, షేక్ యాకూబి తదితరులు పాల్గొన్నారు.

## నేను అభిమన్యుడిని కాను అర్జునుడిలా గెలిచి వస్తా



**ప్రజాపక్షం/గజ్వేల్ :** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని, అలాగే రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిపించి బిజెపికి బహుమతి ఇవ్వడంతో పాటు మెదక్ పార్లమెంటు నుండి అభిమన్యుడిలా కాకుండా అర్జునుడిలా గెలిచి వచ్చి తీరుతానని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు పేర్కొన్నారు. ఆదివారం వర్గల్, ములుగు, గజ్వేల్ లలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దోచుకున్న డబ్బును దాచుకోవడానికి బిఆర్ఎస్ తమ పార్టీ అభ్యర్థిగా వెంకట్రాంరెడ్డిని తెరపైకి తెచ్చినట్లు ఎద్దేవా చేశారు. పటాన్చెరు కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిలో భాగస్వామిగా నిలిచిన నీంల మధుకు కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఇవ్వడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంటు నుండి బిజెపి అభ్యర్థిని గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, సురేష్ గౌడ్, సింగం సత్తయ్య, నందన్ గౌడ్, బాల్ రెడ్డి, శ్రీరామ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలతో నీటి వృధా



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రోడ్ల వెంట ఎక్కడ చూసిన మిషన్ భగీరథ లీకేజీలే కనిపిస్తున్నాయి. మండలంలోని హవల్దార్ పల్లి, కొత్తకొండ, గట్లనర్సింగాపూర్ గేటువాళ్ల వద్ద లీకేజీలతో నీళ్లు వృధాగా పోతున్న అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఒకవైపు ప్రభుత్వం, జిల్లా అధికారులు సమీక్షలు పెట్టి ప్రజలకు నీళ్లను అందించేందుకు యుద్ధప్రాతిపాధికన చర్యలు తీసుకోవాలని చెప్పిన క్షేత్రస్థాయిలో అధికారులు అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రానున్న ఎండకాలంలో ఎక్కడ లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టి ప్రజలకు నీళ్లు అందించాలని ఆదేశాలున్న భేఖాతరు చేస్తున్నారు. మండలంలో చాలా చోట్లు ఇలాంటి పరిస్థితే నెలకొని ఉంది. మిషన్ భగీరథ అధికారులు స్పందించి రిపేర్లు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# మొరం వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి గ్రామశివారులోని తెల్లపలుగు గుట్టతోపాటు సమీపంలోని ప్రభుత్వ భూములు రోజురోజుకూ మాయమౌతున్నాయని వేలేరు సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య,వేలేరు మండల యూత్‌కాంగ్రేస్ అధ్యక్షుడు గ్రామమాజిఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు,వేలేరు మండలంలోని కొంమంది స్వార్ధరాజకీయనాయకులు,ప్రభుత్వ అధికారుల అండదండలతో అక్రమంగా మట్టి మొరం దందాను వ్యాపారులు ధనార్జనేధ్యేయంగా యధేచ్ఛగా అక్రమంగా మట్టిమొరం దందాను కొనసాగిస్తున్నా మండలరెవెన్యూఅధికారులు,జిల్లామైనింగ్ అధికారులు,పోలీస్ యంత్రాంగం పట్టించుకోవడంలేదని వేలేరు సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య,వేలేరు మండలకాంగ్రేస్ యూత్‌అధ్యక్షుడు ఎండి సద్దాంహుస్సేన్ ఆదివారం ప్రభుత్వఅధికారుల పనితీరుపై ధ్వజమెత్తారు కొంతమంది వ్యాపారుల ధనదాహానికి మండలంలోని వివిధగ్రామాలలో అక్రమంగా మొరం దందా జరుపుతూ కోట్లాది రూపాయలను సంపాదించుకుంటున్నా మైనింగ్ అధికారులు,రెవెన్యూఅధికారులు,పోలీస్‌యంత్రాంగం పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు,గతకొంతకాలంగా వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలోనే కాకుండా గొల్లకిష్టంపల్లి శివారులోని తెల్లపలుగు గుట్టతోపాటు చుట్టు ప్రక్కలగలప్రభుత్వభూములు సైతం మాయమౌతున్నాయని ఈఅక్రమమొరం వ్యాపారులపై ప్రభుత్వ అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని వేలేరుసిపిఐ మండల కార్మదర్శి గడ్డమీది శంకరయ్య,వేలేరు కాంగ్రేస్‌పార్టీ యూత్ మండలఅధ్యక్షుడు ఎండి సద్దాంహుస్సేన్ ప్రభుత్వఅధికారులను కోరుతున్నారు..



## మాదిగ సామాజిక వర్గానికి పదవులు వర్తించవా..?

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ నాయకులు సమావేశమైనారు. ఆదివారం వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లను నియమిస్తూ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు నియమాక పత్రాలను జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశానుసారం నియామక పత్రాలను అందజేయడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేస్తామని తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో తమ వంతు కృషి అందిస్తామని వివరించారు. అనంతరం దమ్మన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దుబ్బ యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాదిగ సామాజిక వర్గానికి పదవి బాధ్యతలు వర్తించవా అంటూ శేఖర్ రావుని ప్రశ్నించారు. వర్ధన్నపేట ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలకు అవకాశం ఇవ్వరు, మండల పరిధిలో ఎస్సీలకు ఎలాంటి బాధ్యతలు లేవు అన్నారు. కేవలం ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు పార్టీ జెండాలు మోయడం, ఫ్లెక్సీలు కట్టడం, నమ్మకంగా పనిచేయడం తప్ప పదవులు అనుభవించడానికి పనిచేయరా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసమే పనిచేసిన దొమ్మటి సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్ వంటి సీనియర్ నాయకులను ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా ఎందుకు ప్రకటించడం లేదన్నారు. అలాంటి నిఖార్సైన నాయకులను పక్కనపెట్టి, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తవారికి అవకాశాలు కల్పించడం మాదిగ సామాజిక వర్గాన్ని కించపరచడమే అన్నారు. కనీసం మండల పరిధిలోనైనా అవకాశాలు కల్పించకపోవడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/నల్లబెల్లి:** పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం అవుతాయని రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు . ఆదివారం నల్లబెల్లి మండలంలోని మేడేపల్లి జిల్లా పరిషత్తులో పని చేస్తున్న కృష్ణమూర్తి ,నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న జి.బిక్షపతి ఇటివల ఎసిబి అధికారులు ఆకస్మీకంగా చేస్తున్న దాడుల సందర్బంగా సహాయకులుగా వెళ్లుతున్న కారు ప్రమాదంలో ఇరువురికి గాయలు కావడంతో పరమర్శించి నల్లబెల్లి మండల పిఆర్‌టియు సంఘం నకిరెడ్డి మహేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష 25 వేల రూపాయులు విరాళాలు సేకరించి గాయపడిన వ్యక్తులకు నగదు అందజేశారు . ఈసందర్బంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీంధర్‌రెడ్డిలతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పిఆర్‌టియుటిఎస్ నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని చెప్పారు . ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు సంఘం వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆపదలో ఉన్న ఉపాధ్యాయులను అదుకునేందుకు ముందుకు వచ్చిన తోటి ఉపాధాయుల స్పూర్తిని అభినందించారు . ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయులను అదుకునేందుకు సహకారం అందించేందుకు కృషి చేసిన మండల పిఆర్‌టియు టిఎస్ బాద్యులను అభినందించారు . ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎండి గఫార్ ,కరీంనగర్ జిల్లా మాజీ ప్రదాన కార్యదర్శి జాలీ రాఘవరెడ్డి ,నల్లబెల్లి మండల సంఘం కార్యదర్శి ఊడుత రాజేంధర్ ,పోలోజు బిక్షపతి ,చంద్రశేఖర్ ,తిరుపతిరెడ్డి ,సుభాష్ ,కృష్ణ ,కందగట్ల నాగరాజ్ ,పురం భధ్రినాథ్ తదితరులు పాల్గోన్నారు .



## న్యూ కౌటిల్యాస్ హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కరీమాబాద్ అండర్ రైల్వే గేటు ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హైస్కూల్‌లో పాఠశాల వార్షికత్సోవ వేడుకలు వైభవంగా సాగాయి. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు కోడం సురేందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్ల పద్మావతి విద్యా సంస్థల అధినేత తాళ్ల మల్లేశం హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత స్వాగత ఉపన్యాసం చేయగా కరస్పాండెంట్ కోడం శ్రీధర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా నలబైవ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరయ్యారు. వడుప్సా గౌరవ అధ్యక్షులు ఎ.సాంబమూర్తి, జిల్లా అధ్యక్షులు, ఎ.వీరస్వామి, కార్యదర్శి బిల్లా రవి, జిల్లా కోశాధికారి టి.జ్ఞానేశ్వర్ సింగ్‌లు హాజరయ్యారు. ముఖ్య అతిథి మల్లేశం మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్ ఉపయోగంలోని లాభనష్టాలు గురించి తల్లిదండ్రులకు వివరించారు. సభాధ్యక్షులు కోడం సురేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న శక్తులను వెలికి తీయుటకు ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఉండాలన్నారు. మరుపల్లి రవి మాట్లాడుతూ చదువు ప్రాముఖ్యతను చదువు లేకపోవడం వలన వచ్చే ఇబ్బందులను గురించి వివరించారు. వడుప్సా గౌరవ అధ్యక్షుడు సాంబమూర్తి మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న నిగూఢ శక్తులను బయటకి తీయడానికి ఇటువంటి ఉత్సవాలు ఉపయోగపడుతాయన్నారు. ఒగ్గు కథాకళాకారుడు, వడుప్సా జిల్లా అధ్యక్షులు వీరస్వామి తన గానామృతంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. వడుప్సా కార్యదర్శి బిల్లా రవి మాట్లాడుతూ నేటి యువత దేశానికి ఆదర్శం కావాలని అభిప్రాయపడ్డారు. కోశాధికారి జ్ఞానేశ్వర్ సింగ్ తన చిన్ననాటి స్మృతులను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ 35మందితో ప్రారంభమైన ఈ పాఠశాల నేడు వెయ్యి మందికి పైగా విద్యార్థులను కలిగి ఉండటం కేవలం తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల ఫలితాలు మాత్రమేనని అభిప్రాయపడ్డారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ చదువుతో పాటు ఈ పాఠశాలలో అన్ని రకాల కరిక్యులర్ యాక్టివిటీలను నిర్వహించడం ప్రతి ఒక్క పండుగను వాటి గురించి పిల్లలకు వివరిస్తూ నూతన పోకడలను విద్యార్థులను అందిస్తున్నామని తెలిపారు. అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండి దేశ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. అలాగే తల్లిదండ్రుల ప్రోత్సాహం తమ పాఠశాలపై అనునిత్యం ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌ట్రా జబర్దస్త్ ఫేమ్ 65శ్రీనివాస్ యాంకర్‌గా ఉండగా తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

